

హెల్త్ కోర్సులకు దరఖాస్తు గడువు 20

వికారాబాద్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో హెల్త్ కోర్సులకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఈనెల 20 వరకు పొడిగించినట్లు మెడికల్ బోర్డు నిర్ణయించిందని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో డీఎల్ఎంటీ 30 సీట్లకుగాను.. 25, డీడీఐ ఏఎల్‌పై 30 సీట్లకు 5 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెండేళ్ల డిప్లొమా కోర్సుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, రిజర్వేషన్ రూల్స్ పాటిస్తారని, ట్యూషన్ ఫీజు సంవత్సరానికి రూ.6వేలు చెల్లిస్తే ఈపాస్ ద్వారా తిరిగి చెల్లిస్తారని చెప్పారు.



మేడ్చల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన బాలల దినోత్సవంలో అధికారులు, టీచర్లు, విద్యార్థులు

బాగా చదువుకుంటేనే
మంచి భవిష్యత్తు

- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్
- ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

వికారాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, అశ్రద్ధ చేయకుండా అందరూ బాగా చదువుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం పట్టణంలోని సంగం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించగా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్‌తో ఆయనకు స్వాగతం పలుకగా, పరిగి బాలసదనం విద్యార్థినీలచే నృత్యప్రదర్శన ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాచా నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమైందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర పోటీల్లో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు పట్టణంలోని జిల్లా పరిషత్(బాలుర) ఉన్నత పాఠశాలను సందర్శించారు. చిత్రలేఖనం పోటీలను నిర్వహించగా.. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. డిగ్రీ కళాశాలలో నీటి సౌకర్యం, మరుగుదొడ్ల మరమ్మతులకు అయ్యే ఖర్చుల వివరాలను సమర్పించాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి, కాంతారావు, శ్రీకాంత్, బాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో..

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) : జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బాలబాలికలు చదువుతోనే ఏదైనా సాధించగలుగుతారని, ఉన్నతస్థాయిలో ఉంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డీఆర్వో హరిప్రియ, అధికారులు స్వర్ణలత, రఘునాథస్వామి, రామ్మోహన్, నాగమణి, ఇంతియాజ్ రహీం, టీచర్లు పాల్గొన్నారు.

మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తాజాగా రుణ బీమా, ప్రమాద బీమా పథకాలను ప్రవేశపెట్టి సంఘంలోని సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు ధీమా కల్పించింది. ఏదైనా కారణం చేత సభ్యురాలు చనిపోయినా లేదా వైకల్యం సంభవించినా వారికి, వారి కుటుంబాలకు ఈ ఉచిత బీమా పథకాలను అందిస్తారు. అంతేకాకుండా చనిపోయిన సభ్యులకు సంబంధించిన బకాయిలు కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పథకాల ద్వారా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో లక్షల మంది స్వయం సహాయక సభ్యులు లబ్దిపొందే అవకాశం లభించింది.



బీమాతో ధీమా

మహిళా సంఘాల సభ్యులకు ఉచిత రుణ, ప్రమాద బీమా

- ప్రమాదమైతే రూ.10లక్షలు, సహజ మరణమైతే రూ.2లక్షలు
- వంద శాతం వైకల్యమైనా రూ.10లక్షలు వర్తింపు
- 50 శాతం వైకల్యం చెందితే రూ.5లక్షలు
- ఉమ్మడి జిల్లాలో 4,06,350 మంది సభ్యులకు ప్రయోజనం
- ఇప్పటికే 69 కుటుంబాలకు బీమా చెల్లించేందుకు నిర్ణయం



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయి. అయితే ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మహిళా స్వయం సహాయక సభ్యుల కోసం ఉచిత రుణ బీమా, ప్రమాద బీమా పథకాలను అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో ఉమ్మడి జిల్లాలో దాదాపు 5లక్షల మందికి పైగా స్వయం సహాయక సభ్యులకు ప్రయోజనం కలగనుంది. ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులు ఏదైనా కారణం చేత చనిపోయినా లేదా వైకల్యం సంభవించినా వారికి, వారి కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు ఉచిత బీమా పథకాలను అమలు చేస్తున్నారు. మహిళా స్వయం సహాయక సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షలు వారి కుటుంబ సభ్యులకు బీమా అందజేస్తారు. అలాగే ఏదైనా ప్రమాదంలో 100శాతం వైకల్యం సంభవించినా రూ.10లక్షల బీమా చెల్లిస్తారు. 50శాతం వైకల్యం చెందితే రూ.5లక్షలు, సహజ మరణం

ఉమ్మడి జిల్లా సంఘాలు, సభ్యుల వివరాలు

జిల్లా	మహిళా సంఘాలు	సభ్యులు
రంగారెడ్డి	19,209	2,06,116
వికారాబాద్	15,622	1,63,452
మేడ్చల్	3,390	36,782

మిగతా 7వ పేజీలో...

- 28 నెలలుగా నిలిచిన నియామకాలు
- 33మంది బాధిత కుటుంబాల ఎదురుచూపులు ఫలించేదెప్పుడో?

కారుణ్యం కరుణించేనా?



వికారాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల్లో కారుణ్య నియామకాల కోసం బాధిత కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. 28 నెలలుగా కారుణ్య నియామకాలు చేపట్టకపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో 2022, జూలై నెల వరకు కారుణ్య నియామకాలు చేపట్టిన జిల్లా పరిషత్ అధికార యంత్రాంగం.. ఆ తరువాత వివిధ కారణాలతో నిలిపివేసింది. ఉద్యోగుల పదవీ విరమణ గడువును 58 నుంచి 61 ఏళ్లకు పెంచడంతో ఇంతవరకు ఖాళీలు ఏర్పడడం లేదు. జీవో 317 ప్రకారం చేపట్టిన ఉద్యోగుల విభజనలో జిల్లాలో వివిధ కేడర్ల పోస్టులన్నీ భర్తీ అయ్యాయి. ఇటీవల ఉద్యోగ విరమణల ప్రక్రియ ప్రారంభమైనా జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో ఉద్యోగ విరమణలు కొనసాగడం లేదు. జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తేనే జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ అవుతాయి. లేకపోతే ప్రభుత్వం సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి ఆర్థికశాఖ అనుమతి వస్తేనే నియామకాలకు మార్గం సుగమమవుతుంది. స్థానిక సంస్థల్లో కారుణ్య నియామకాల కోసం మృతిచెందిన 33 ఉపాధ్యాయ, స్థానిక సంస్థల ఉద్యోగుల కుటుంబాలకు చెందిన వారసులు జిల్లా పరిషత్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. కారుణ్య నియామకాల కింద డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులకు జూనియర్ అసిస్టెంట్, తెలుగు, ఇంగ్లీష్ హయ్యర్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు టైపిస్టులుగా ఉద్యోగాల్లో నియమిస్తారు. పదో తరగతి వరకు చదువుకున్న అభ్యర్థులను ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాల్లో నియామకం చేస్తారు. జడ్పీ పరిధిలో టైపిస్ట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. కాగా, జిల్లాలో కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో 24 మంది జూనియర్ అసిస్టెంట్, 9 ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలకు అర్హతలు కలిగి ఉన్నారు. సబార్డినేట్ ఉద్యోగాల అర్హత ఉన్న వారు కూడా డిగ్రీ పూర్తి చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్నవారిలో ఇంజనీరింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు బీఈడీ విద్యార్హత

మిగతా 8వ పేజీలో...

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు
పూర్తయ్యేనా?

- ఆదాయాన్ని కోల్పోతున్న మార్కెట్ కమిటీ
- వృథాగా పడి ఉన్న రైతు బజార్ షెడ్లు, దుకాణాలు
- ప్రభుత్వం మారడంతో ఆగిన నిధులు

8

కష్టపడితే అసాధ్యం
సుసాధ్యమే

- ఇష్టంతో సాధన చేస్తే లక్ష్యాన్ని సాధించవచ్చు
- క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం
- ఇంటర్నేషనల్ అథ్లెటిక్ ఛాంపియన్ నందిని
- అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో స్పోర్ట్స్ మీట్

6

కూలీల కొరత..
పొలంలోనే పత్తి

- కిలో పత్తి తీసేందుకు రూ. 15 డిమాండ్
- భారీగా తగ్గిన పంట దిగుబడి
- పెట్టుబడి ఖర్చులు కూడా రావని రైతుల ఆవేదన
- వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో పరిస్థితి

6

రోడ్డు పక్కన సర్వే ఫారాలు

- అధికారులకు సమాచారం ఇచ్చిన ఆటో డ్రైవర్
- స్వాధీనం చేసుకున్న మేడ్చల్ మున్సిపల్ కమిషనర్



మేడ్చల్ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వే ఫారాలు మేడ్చల్ పట్టణ జాతీయ రహదారి పక్కన పడి ఉండటంతో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి స్వాధీనం చేసుకున్నారు. మున్సిపల్ పరిధిలో అత్వెల్లి సమీపంలోని రేకుల బావి నుంచి ఎల్లంపేట చౌరస్తా వరకు గల 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన గాలిలో ఎగురుతున్న సమగ్ర కుంటుంబ సర్వేఫారాలను గమనించి ఓఆటోడ్రైవర్ గురువారం సాయంత్రం మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తన సిబ్బందితో ఫారాలు పడివున్న ప్రాంతానికి చేరుకుని వాటిని సేకరించి కార్యాలయానికి తీసుకొచ్చారు. కాగా ఫారాల్లో ఎలాంటి వివరాలు లేకుండా ఖాళీగా ఉండటం గమనార్హం. ఫారాలు తరలిస్తున్న క్రమంలో రోడ్డుపై పడిపోయి ఉండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 500వరకు ఫారాలు స్వాధీనం చేసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. సేకరించిన ఫారాలు పూర్తిగా చితికిపోవటంతో నిరుపయోగంగా మారాయని తెలిపారు. ఫారాలు సేకరించిన విషయంపై జిల్లా ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చామని చెప్పారు. ఫారాలు రోడ్డుపై పడి ఉండటం పట్ల అధికారులు విచారణ చేపట్టారని కమిషనర్ నాగిరెడ్డి వెల్లడించారు.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తనీయొద్దు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి



తేమ శాతం పరిశీలిస్తున్న మోహన్‌రెడ్డి

బొంరాస్‌పేట్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. గురువారం ఆయన బొంరాస్‌పేట్, ఏర్పుమళ్ల గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో నిబంధనలు పాటించాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం నాందర్‌పూర్ గ్రామంలో పంటను పరిశీలించి సస్యరక్షణ మెళకువలను పాటించాలని రైతులకు వివరించారు. ఆయనతో ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏఈవోలు శైలజ, స్వాతి తదితరులు ఉన్నారు.

దేశానికి వెన్నెముక రైతులు

- అఖిల భారత సహకార వారోత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

శామీర్‌పేట, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రతీ మనిషికి పట్టెడన్నం పెట్టినవాడే దేశం అభివృద్ధి చెందుతుందని, రైతులు దేశానికి వెన్నుముక లాంటివారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం శామీర్‌పేట రైతు సహకార సంఘం ప్రాంగణంలో చైర్మన్ మధుకర్‌రెడ్డితో కలసి ఈనెల 14 నుంచి 20వరకు నిర్వహించే 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఎంపీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ నిరుపేద దేశంగా ఉన్న భారత్ ఆర్థికంగా ఎదగాలంటే అన్నివర్గాలు కలసికట్టుగా పనిచేస్తూ రైతులకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ల వెంట పరిగెత్తితే అభివృద్ధికి బాటలు పడవని, దేశం ఆర్థికంగా ఎదగాలంటే కేవలం టెక్నాలజీ, కార్పొరేట్ అంటే సరిపోదని.. లాభనష్టాలను చూడకుండా వ్యవసాయ రంగంలో రైతాంగానికి పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. సహకార సంఘాలు రైతులను ప్రోత్సహించాలని, నూతన వంగడాలు, మార్కెటింగ్ వంటి అంశాలు, కొత్త పెట్టుబడులతో ఆర్థిక పరిపుష్టి సాధించాలని హితవు పలికారు. రైతుల సంక్షేమానికి కావల్సిన సదుపాయాలను కేంద్రం ద్వారా కల్పించేందుకు కృషి చేస్తానని ఈటల భరోసా కల్పించారు. శామీర్‌పేట రైతు సహకార సంఘం చైర్మన్, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ అప్పుల ఊబిలో ఉన్న శామీర్‌పేట సహకార సంఘాన్ని డైరెక్టర్లు, రైతుల సహకారంతో లాభాల బాటలోకి తీసుకవచ్చినట్లు వివరించారు. రాష్ట్ర రైతు సహకార సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలుయాదవ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



అబ్బో.. ఎంత పెద్ద ట్రైలరో..

138 టైర్లు కలిగిన భారీ ట్రైలర్లపై పెద్ద పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను హైదరాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకలోని హుమ్నాబాద్‌కు తరలిస్తుండగా గురువారం కొడంగల్ శివారులోని రోడ్డుపక్కన నిలిపి ఉంచారు. పటాన్‌చెరు మండలం రుద్రారంలోని తోషిబా యూనిట్‌లో తయారైన రెండు భారీ ట్రాన్స్‌ఫార్మర్లను తరలిస్తున్నట్లు డ్రైవర్లు చెప్పారు. - కొడంగల్ రూరల్, నవంబరు 14

పరమ పావనం.. ఆలయ దర్శనం

పరమ శివుడికి ప్రీతికరమైన కార్తీక మాసంలో ఆచరించే పూజలు, వ్రతాలు పుణ్యఫలాన్నిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రధానంగా కార్తీక పౌర్ణమి రోజున ఆలయాలకు భక్తులు పోటెత్తుతారు. కార్తీక దీపాలు వెలిగించి భక్తిపారవశ్యంలో మునిగితేలుతారు. ఈ రోజున జిల్లావ్యాప్తంగా శివాలయాల తోపాటు ఇబ్రహీంపట్నంలో ప్రధానంగా లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, మంచాలలో దక్షిణకాశీగా భాసిల్లుతున్న బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం, యాచారం మండలం నందివనపర్తిలో జ్ఞాన సరస్వతి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంటుంది. శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఈ ఆలయాలను ముస్తాబు చేశారు.



7

గంజాయి, డ్రగ్స్ వినియోగంపై దృష్టి పెట్టండి

హైదరాబాద్ సిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):గంజాయి, డ్రగ్స్ వినియోగంపై గట్టి నిఘా పెట్టాలని, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఉక్కుపాదం మోపాలని రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అబ్కారీ భవన్‌లో గురువారం డివిజన్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎక్సైజ్ శాఖ గురించి ప్రజల్లో మంచి భావన వచ్చేలా పని చేయాలన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, గంజాయి, డ్రగ్స్‌పై నిఘా పెట్టాలని, ఫంక్షన్‌హాళ్లు, ఫామ్‌హౌస్‌ల్లో జరిగే లిక్కర్ పార్టీలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్. సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు ఎస్కే.ఫయాజోద్దీన్, కె.నవీన్ కుమార్, ఎస్.క్రిష్ణప్రియ, ఉజ్వలరెడ్డి, విజయ్‌భాస్కర్, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల సీఐలు, డీటీఎఫ్ టీమ్‌ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కూలీల కొరత.. పొలంలోనే పత్తి

మర్పల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలతో దెబ్బతిని కాస్త దిగుబడి వచ్చిన పత్తి పంటకు కూలీల కొరత శాపంగా మారింది. కూలీల కొరత కారణంగా రైతులు పత్తి పంటను పొలాల్లోనే వదిలేసిన దుస్థితి నెలకొంది. మర్పల్లి మండలంలో 3వేల హెక్టార్లకు పైగా పత్తిపంటను రైతులు సాగు చేశారు. ఎకరానికి దాదాపు రూ.20వేల నుంచి రూ.25వేల వరకు పెట్టుబడి పెట్టగా పంటసాగు చేసినప్పటి నుంచి అకాల వర్షాలతో పంట ఎర్రబారింది. మొక్కకు దాదాపు 50 నుంచి 100 కాయలు కాయాల్సి ఉండగా 30లోపు పత్తికాయలు కాశాయని రైతులు వాపోయారు. ప్రస్తుతం పత్తిపంట చేతికి రావడంతో కూలీల కొరతతో ఇబ్బందులు తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిలోపత్తిని తీసేందుకు రూ.11నుంచి రూ.15వరకు కూలీ అడుగుతున్నారని, ఇలా అయితే తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. కనీసం పెట్టుబడి రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు దిగులు చెందుతున్నారు. మార్కెట్‌లో పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందనే సాకుతో రూ.7వేలకు క్వింటాలు ధర పలకడం లేదని రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది పత్తి రైతులకు తీరని నష్టం వాటిల్లుతోందని చెబుతున్నారు.


కూలీల కొరతతో పొలంలో వదిలేసిన పత్తి పంట

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

వికారాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని జిల్లా న్యాయసేవ అధికారి, న్యాయమూర్తి డి.బి. శీతల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో గురువారం చిల్డ్రన్స్ డే సందర్భంగా జిల్లా న్యాయసేవ అధికారి, న్యాయమూర్తి డి.బి.శీతల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలో జానవి ప్రథమ బహుమతి, సుప్రియ ద్వితీయ, సుకృతి తృతీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి డీబీ శీతల్ మాట్లాడుతూ.. చిన్నతనమే అందరికీ ప్రియమైనదని, బాల్యాన్ని సరైన రీతిలో ఉపయోగించుకుంటే మంచి భవిష్యత్తు సాధించవచ్చన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా బాల్య వివాహాలు చేయడం నిందించదగ్గ చర్య అని వ్యాఖ్యానించారు. ఇటీవల తన పరిధిలో బాల్య వివాహ కేసులో ఓ బాలికను ఇతర రాష్ట్రానికి పంపగా పోలీసుల సాయంతో 24గంటల్లో చిల్డ్రన్స్ హోంకు తీసుకొచ్చామన్నారు. విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గుర్తించే అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్లు వెంకటేష్, రాము, న్యాయవాది రాజశేఖర్, పాఠశాల హెచ్‌ఎం శ్రీశైలం, ఉపాధ్యాయులు వీరేశం పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా న్యాయసేవ అధికారి, న్యాయమూర్తి డీబీ శీతల్

తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి బక్కని నర్సింహులు


దొంగఎన్కెపల్లిలో టీడీపీ సభ్యత్వం చేస్తున్న ఆ పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి బక్కని నర్సింహులు

పరిగి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తామని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. దోమ మండలం దొంగఎన్కెపల్లిలో గురువారం టీడీపీ సభ్యత్వాలు చేయించారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల పట్ల ప్రజలు విసుగు చెంది ఉన్నారని తెలిపారు. ఏపీలో సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. తెలంగాణలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తోందన్నారు. ఈరోజు హైదరా బాద్ అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు ఉందంటే అది ఎన్టీఆర్, చంద్రబాబుల పుణ్యమేనన్నారు. టీడీపీలో సభత్వాలు తీసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని గ్రామాలను పర్యటించి సభ్యత్వ కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్, వెంకటేశ్, కో-ఆర్డినేటర్ రాఘవులు, పరిగి మండల ఇన్‌చార్జి సంగం చంద్రశేఖర్, నాయకులు కృష్ణస్వామి, తామిదాన్ తదితులు పాల్గొన్నారు.

తెగిన ఫిరంగి కాలువ



శంకర్‌పల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వరదొచ్చి తెగిన ఫిరంగి కాలువకు నీటిపారుదల శాఖ అధికారులు మరమ్మతులు చేయించడం లేదని మోకిల రైతులు అన్నారు. తెగిపోయిన కాలువను గురువారం వారు పరిశీలించారు. కాలువ నీటితో పొలాలు ఇసుక మేట వేస్తున్నామని చెప్పారు. పొలాలు దళితులవైనందునే మరమ్మతులు చేయడంలేదని ఆరోపించారు. అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కొమ్ముకాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోకిల-పిల్లిగుండ్ల గ్రామాల మధ్య మట్టిరోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో ప్రమాదాలు జరిగాయని తెలిపారు. అధికారులు స్పందించకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

కాలేజీ నిర్మాణానికి రూ.25లక్షల విరాళం


రూ.25లక్షల చెక్కును ఎమ్మెల్యేకు అందజేస్తున్న కాశీనాథ్‌రెడ్డి

కొత్తూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌లో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి తనవంతు సాయంగా స్వస్తిక్ మిర్చి పరిశ్రమ యాజమాన్యం రూ.25లక్షల రుపాయల విరాళాన్ని ప్రకటించింది. కొత్తూర్‌లో ఎమ్మెల్యే శంకర్‌కు స్వస్తిక్ మిర్చి యాజమాన్యం తరుపున కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాండ్ర కాశీనాథ్‌రెడ్డి రూ.25లక్షల చెక్కును అందజేశారు. స్వస్తిక్ మిర్చి యాజమాన్యానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

కష్టపడితే అసాధ్యం సుసాధ్యమే

ఇంటర్నేషల్ అథ్లెటిక్ ఛాంపియన్ నందిని

వికారాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కష్టపడితే అసాధ్యం సుసాధ్యమేనని ఇంటర్నేషనల్ అథ్లెటిక్ ఛాంపియన్ నందిని అగసారా అన్నారు. వికారాబాద్ అనంతగిరి పల్లి సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో గురువారం జరిగిన 10వ ఓనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని ఎంత కష్టమైనా ఇష్టంతో సాధన చేసినట్లయితే తప్పనిసరిగా లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. గురుకుల పాఠశాలలో ఉన్న సౌకర్యాలు మరెక్కడా ఉండవన్నారు. ఇక్కడ క్రీడల్లో తర్ఫీదు పొందితే జాతీయ స్థాయిలో రాణించగలమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా పనిచేస్తే పూర్తి ఏకాగ్రతతో, ఇష్టంతో చేయాలన్నారు. జిల్లా వైద్యాధికారి వెంకటరవణ మాట్లాడుతూ.. విద్యార్థులు ఏదైనా సాధించాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పినట్లుగా నడుచుకోవాలని, ప్రతీ ఆలోచన విజయం వైపు దూసుకెళ్లే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులు మరింత రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశ సభ్యుడు వడ్లనందు, ప్రిన్సిపాల్ రమాదేవి, డాక్టర్ నిఖిల్, పలువురు వ్యాయమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇంటర్నేషల్ అథ్లెటిక్ ఛాంపియన్ నందిని

కార్మికులకు కనీస వేతనం అందించాలి


యూనివర్సిటీ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

నందిగామ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సింబియాసిస్ కళాశాల కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర సెక్రటరీ రఘు డిమాండ్ చేశారు. గురువారం మొదళ్లగూడలోని సింబియాసిస్ యూనివర్సిటీ వద్ద కార్మికులు ఆందోళన చేశారు. వేతనాలు పెంచాలని, పని ఒత్తిడి తగ్గించాలన్నారు. ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు వారికి మద్దతిచ్చారు. కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు సరిగ్గా ఇవ్వడం లేదని రఘు యాజామాన్యం దృష్టికి తీసుకెళ్లారు. కాలేజీ ప్రతినిధి వేణుగోపాల్ కాంట్రాక్టర్‌తో మాట్లాడుతానని చెప్పడంతో కార్మికులు వెళ్లిపోయారు. అయితే కార్మికులకు సరైన వేతనాలే ఇస్తున్నామని లేబర్ కాంట్రాక్టర్ తెలిపాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల నవీన్‌గౌడ్, సుదర్శన్, అనిల్‌రెడ్డి, సతీష్, నర్సింహ, శ్రీపతిరెడ్డి, జంగయ్య, శేఖర్‌రెడ్డి, నవీన్, ప్రతాప్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలకు సమష్టి కృషి అవసరం


తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం వెంకటరమణశాస్త్రి

యాచారం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఎదుగుదల కోసం తల్లిదండ్రుల శ్రమ వెలకట్టలేనిదని నందివనపర్తి జడ్పీ పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణశాస్త్రి అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషిచేస్తేనే విద్యార్థులు బాగా చదువుతారని చెప్పారు. గురువారం పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేంలో మాట్లాడారు. ఏడాది పరీక్షలు దగ్గర పడుతున్నందున ఇంట్లో వారికి పనులు చెప్పకుండా చదివించాలన్నారు. పిల్లలకు మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలను ఇవ్వొద్దని కోరారు. అంతకు ముందు బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. టీచర్లు కిషన్, శిరీష, పద్మ, శ్రీలత, సుధారాణి, పద్మలత, వెంకటేశం, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వ భూములు తీసుకోవాలి



కొడంగల్ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పేరుతో పేద రైతుల భూములు తీసుకోవద్దని, ప్రభుత్వ భూములు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఆయన కొడంగల్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం కొడంగల్ ప్రాంతంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్‌తో పేదరైతుల భూములు తీసుకోవద్దని, కొడంగల్ ప్రాంతంలో ఉన్న 1156 ప్రభుత్వ భూములను తీసుకోవాలన్నారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే కొట్టి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బుస్స చంద్రయ్య, మంగమ్మ, నాయకులు శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్

దోమ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మోత్కూర్‌లో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్ బాబు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



మాట్లాడుతున్న ఉమాహారతి

ధారూరు, నవంబరు14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమాహారతి అన్నారు. యంగ్ ఓరియంటేషన్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్‌జీవో ఆర్గనైజర్ పవిత్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలి



బహుమతులు అందజేస్తున్న దిశా కమిటీ సభ్యుడు వడ్ల నందు

వికారాబాద్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని దిశా కమిటీ సభ్యుడు వడ్ల నందు అన్నారు. అనంతగిరిపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం నిర్వహించిన 10వ జోనల్ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . విద్యార్థుల క్రీడా అభివృద్ధికి సహకారం అందించే ఉద్దేశంతో వడ్లనందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు క్రీడా పరికరాలు, బహుమతులను విరాళంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, మా శారద ఆస్పత్రి డైరెక్టర్, దిశా జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ రాజశేఖర్, మాజీ సర్పంచులు యాదగిరి, ఆనంద్ పీటీ చందర్, వైస్ ప్రిన్సిపల్ జేజే ప్రవీణ్ కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలి



మహనీయులకు నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి

షాద్‌నగర్ రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో గురుకులాల విద్యార్థులు క్రీడాలలో రాణించి, ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కమ్మదనం గురుకుల పాఠశాలలో ఈ నెల 11న ప్రారంభమైన పదో జోనల్ క్రీడలు గురువారం ముగిసాయి. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో బాలికలు ప్రతిభ చూపారని కితాబునిచ్చారు. విజేతలకు అవార్డులందజేశారు. ప్రిన్సిపల్ విద్యుల్లత తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో నాటిన మొక్కలు నరికివేత



దోమ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి):మండలంలోని మోత్కూర్ గ్రామ పంచాయతీలో రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో ఎన్నో రోజుల నుంచి పెంచిన మొక్కలను గొన్నె నాయక్ తండా గ్రామ పంచాయతీకి చెందిన కొందరు వ్యక్తులు చెట్లను నరికివేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అదే గ్రామానికి చందు చెట్లు ఎందుకు నరికేస్తున్నారని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి రోడ్డుకు ఇరువైపులా చెట్ల నరికివేతకు గురి చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

'నా భర్తను అన్యాయంగా ఇరికించారు'



పరిగి జైలు వద్ద తన బిడ్డతో అఖిల

పరిగి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తన భర్తను అన్యాయంగా లగచర్ల ఘటనలో ఇరికించారని లగచర్ల గ్రామానికి చెందిన పంచాయితీ కార్యదర్శి రాఘవేందర్ భార్య అఖిల ఆవేదన వ్యక్తం చేసింది. పరిగి సబ్ జైల్‌లో ఉన్నతన భర్త రాఘవేందర్‌ను చూడడానికి ఆరు నెలల బిడ్డతో వచ్చింది. భర్తతో ములాఖత్ అయిన తర్వాత బయటకు వచ్చిన అఖిల ఆంధ్రజ్యోతితో కన్నీటిపర్యంతమైంది. లగచర్లలో గొడవ జరిగినప్పుడు తన భర్త గ్రామంలోనే లేరని, పంచాయితీ కార్యదర్శిగా విధులకు వెళ్లారని తెలిపింది. కక్షపూరితంగా కేసు పెట్టి జైలుకు పంపారని వాపోయింది. తన భర్తను అన్యాయంగా జైలుకు పంపారని, రెండు రోజుల నుంచి తండ్రి కనిపించకపోవడంతో తన బిడ్డ ఏడుస్తుందని వాపోయింది. అక్రమంగా పెట్టిన కేసును ఎత్తివేయాలని ఆమె ప్రభుత్వాన్ని వేడుకుంది.

బలవంతంగా భూములు లాక్కోవద్దు



పరిగి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): దుద్యాల మండలంలో రైతుల భూములను బలవంతంగా లాక్కోవద్దని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య కోరారు. పరిగిలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కలెక్టర్‌పై దాడి జరుగలేదని ప్రకటిస్తే, రైతులకు అక్రమంగా కేసులు పెట్టడంలో అంతర్యమేంటని ప్రశ్నించారు. ఫార్మా కంపెనీల పేరిట గిరిజనుల భూములను లాక్కోవడాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు ఎండీ హబీబ్, సత్తయ్య, రఘురామ్, శేఖర్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.



నేడు కార్తీక పౌర్ణమి

పరమ పావనం.. ఆలయ దర్శనం

- కార్తీక మాసంలో భక్తుల ప్రత్యేక పూజలు
- మహిమాన్విత ఆలయాలకు నెలవు ఇబ్రహీంపట్నం ప్రాంతం
- శైవక్షేత్రాలకు పోటెత్తుతున్న జనం
- నేడు ఘనంగా వ్రతాలు, నోములు

ఆదిబట్ల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పరమ శివుడికి ప్రీతికరమైన కార్తీక మాసంలో ఆచరించే పూజలు, వ్రతాలు పుణ్యఫలాన్నిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాల్లో హైదరాబాద్‌కు చేరువలో ఉన్న పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఈ ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. ఇబ్రహీంపట్నంలో ప్రధానంగా లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, మంచాలలో దక్షణకాశీగా భాసిల్లుతున్న బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం, యాచారం మండలం నందివనపర్తిలో జ్ఞాన సరస్వతి ఆలయం ఉన్నాయి.

దక్షణ కాశీ బుగ్గ క్షేత్రం



ఆరుట్ల బుగ్గ క్షేత్రం

మంచాల మండలం ఆరుట్ల అటవీ ప్రాంతంలో కొండల మధ్య బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రం దక్షణకాశీగా పేరొందింది. ఇక్కడ భక్తులు ఆహ్లాదకర వాతావరణ అనుభూతి పొందుతారు. బండరాళ్ల సొరంగం నుంచి నీటి ప్రవాహం దక్షిణ దిశ నుంచి ఉత్తరానికి, చివరగా తూర్పునకు పారుతోంది. తూర్పు నుంచి వచ్చే మరో ప్రవాహం రెండు దిక్కుల నుంచి వచ్చే నీటితో సంగమం చెంది పడమరకు పారి మళ్లీ దిశ మార్చుకుని తూర్పు కొండల్లో కలుస్తుంది. ఈ నీటిని పవిత్ర జలంగా భావిస్తారు. ఇలాంటి జలధారలు కాశీ తరువాత ఇక్కడే ఉన్నాయని దక్షణ కాశీగా పిలుస్తారు. కార్తీక మాసంలో పౌర్ణమి నుంచి అమాస వరకు వేలాదిగా భక్తులొచ్చి స్నానమాచరిస్తారు. కాగజ్‌ఘాట్ కొండల్లో స్వయంభూగా వెలిసిన వేంకటేశ్వరస్వామి ఆలయం సైతం ప్రాచూర్యం పొందింది. శిలాఫలకం కింద గుడిలో వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారు కొలువయ్యారు. ఇదే మండలం తిప్పాయిగూడలో సరళ మైసమ్మ ఆలయం, రాచకొండ శివాలయాన్ని దర్శించుకోవచ్చు.

ఆలయాలకు నెలవు ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నంలో స్వయం భూగా వెలిసిన లక్ష్మీనర్సింహస్వామి సజీవమూర్తి అని భక్తుల విశ్వాసం. మధ్యాహ్నపూట గర్భగుడి నుంచి సింహం గాండ్రింపు శబ్దాలొస్తాయని అంటారు. కోదండ రామాలయం, శివాలయం, అనంత పద్మనాభస్వామి, నాగమాత, మల్లికార్జునస్వామి ఆలయాలు కూడా మండలంలో ఉన్నాయి. రాయపోలులో పురాతన ఆలయం ఉంది. పోచారంలో పెద్దవాగు సమీప కొండపై బండరాల్ల సందులో వెలసిన లక్ష్మీనర్సింహస్వామి భక్తుల పూజలందుకుంటున్నాడు. కాకతీయల నాటి శైవక్షేత్రం దండుమైలారంలో ఉంది. కాకతీయ రాణి రుద్రమదేవి ఇక్కడ పూజలు చేసిన తరువాతే తన కార్యాలను తలపెట్టేవారి ప్రజలంటారు. మంగల్‌పల్లిలో మమ్మాయి ఆలయం ఉంది. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాన రచనకు ముందు ఈ అమ్మవారిని దర్శించుకున్నట్లు చెబుతారు. కప్పాడులో వేంకటేశ్వరస్వామి, మహిమాన్విత త్రిశక్తి ఆలయాలు ఉన్నాయి. అలాగే ద్వాదశ జ్యోతిర్లింగాల శివాలయం, ఆంజనేయస్వామి ఆలయం, దత్తాత్రేయస్వామి, నాగమాత, గాయిత్రీమాత ఆలయాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి.



భూ లక్ష్మీనరసింహస్వామి ఆలయం

నందివనపర్తిలో స్వయం భూ నందీశ్వరాలయం...

యాచారం మండలం ఆలయాలకు ప్రసిద్ధి. యాచారంలో కొండపై తిరుమలానందస్వామిగా వేంకటేశ్వరుడు పూజలందుకుంటున్నాడు. నందివనపర్తిలో ఓంకారేశ్వరుడిని, దేశంలో ఎక్కడా లేని విధంగా స్వయంభూ నందీశ్వరుడిని దర్శించుకోవచ్చు. ఇక్కడికి ప్రతి సోమవారం భక్తులు తరలివస్తారు. ఇక్కడే జ్ఞానసరస్వతి ఆలయం ఉంది. ప్రతీ వసంత పంచమి నాడు చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహిస్తారు. విద్యార్థులిచ్చిన డబ్బులతోనే ఇక్కడి మూల విరాట్టు, అమ్మవారికి ఆభరణాలు, ధ్వజస్తంభం చేయించారు. ఆలయ స్థాపకులు సదా వెంకట్‌రెడ్డి పలు విద్యా సంస్థలకు ఇప్పటి వరకు 108 సరస్వతీ మాత విగ్రహాలను అందజేశారు. నల్లవెల్లిలో బొగ్గులగుట్టపై సీతారామ చంద్ర స్వామి ఆలయం ప్రసిద్ధిగాంచింది. కొండపై వెలసిన సీతారాములు మరో భద్రాచల రాముడిగా ప్రజలు పిలుచుకుంటారు. అటవీ ప్రాంతంలో తాటికుంట మైసమ్మ ఆలయం ఉంది. ప్రతీ పండుగ పూట ఈ ఆలయాలు భక్తులతో కిటకిటాలాడుతాయి.



నందివనపర్తి జ్ఞాన సరస్వతీ దేవి

గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- అధికారులతో జూమ్ మీటింగ్

వికారాబాద్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఈనెల 17, 18వ తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. గురువారం జూమ్ మీటింగ్ ద్వారా ఆయన మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్లు ప్రతీ సెంటర్‌ను విజిట్‌చేసి సీసీ కెమెరాలు, ఫర్నిచర్, లైట్లు, టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు చెక్ చేయాలని ఆదేశించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. దివ్యాంగులైన అభ్యర్థులు ఇతరులచే పరీక్ష రాసేందుకు అనుమతి కోరితే.. స్క్రైబ్‌లను పరీక్షకు 24 గంటల ముందు పరిచయం చేయించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి, ఆబ్జర్వర్లు, మునిసిపల్ కమిషనర్ జాకీర్‌హుస్సేన్, సూపరింటెండెంట్ నేనావత్ అలీ, అధికారులు పాల్గొన్నారు.



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షలను అధికారులు సమన్వయంతో పనిచేసి సజావుగా జరిగేలా చూడాలని తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షపై సమీక్షా సమావేశంలో మాట్లాడారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వారికి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ.. ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్-3 పరీక్షలకు ఫ్లయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఆర్వో హరిప్రియ, అధికారులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో సైదులు అధికారులను ఆదేశించారు. అంకుశాపూర్ ఏసీఈ కళాశాలలో ఏర్పాటు చేయనున్న గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దారు రాజేందర్, అధికారులు అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి



మాట్లాడుతున్న సీఐ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖారాలను అధిరోహించాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. గురువారం చేవెళ్లలోని జూనియర్ కళాశాలలో చదవి ప్రతిభ చాటిన విద్యార్థులను అయ్యవారి ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. వారికి ప్రోత్సాహక చెక్కులను అందించారు. సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు. ప్రిన్సిపాల్ వెంకటరామారావు మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు అందించడం సంతోషకరమన్నారు. ల్యాబ్‌కు రూ.75వేలు, విద్యార్థులకు రూ.50వేలు ఇచ్చిన ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు గోపాలచారి, శేషాద్రిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కాంచనమాల, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సంధ్యారెడ్డి, రేణుకాచారి, మాణిక్యరెడ్డి, రాజశేఖర్, బాలు, శ్రీనివాస్, ఈశ్వర్, నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఖోఖోలో ప్రతిభ చాటిన విద్యార్థినికి సన్మానం



స్రవంతిని అభినందిస్తున్న ఎంఈవో సత్యనారాయ, శ్రీనివాస్

కడ్తాల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్, ఎంఈవో సత్యనారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ అన్నారు. రావిచెడ్ జెడ్పీ పాఠశాల విద్యార్థిని స్రవంతి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించింది. గురువారం ఎంఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థినికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతిలో విద్యార్థులంతా పాస్ కావాలని కోరారు. కార్యక్రమంలో పీడీ మహ్మద్ సాబేర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభచాటిన విద్యార్థినులకు సత్కారం



స్పందన, భవాని, తేజస్వీని లను సన్మానిస్తున్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ చాటిన వెల్జాల జెడ్పీ పాఠశాల విద్యార్థినులు స్పందన, భవాని, తేజస్వినిలకు గురువారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సీఎల్.శ్రీనివాస్‌యాదవ్ హాజరై బాలికలను సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్ష ఉపాధ్యాయులు విద్యార్థులు బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమాలలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ సబ్జెక్ట్ బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్దూ సబ్జెక్టులో 50 శాతం మార్కులతో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం, అనంతగిరి రోడ్డులోగల జిల్లా పరిషత్(బాలుర) పాఠశాలలోని కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈనెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బీమాతో ధీమా

(5వ పేజీ తరువాయి)

పొందితే రూ.2లక్షల బీమాగా అందిస్తారు. చనిపోయిన సభ్యులకు బ్యాంకులో రుణాలు ఉంటే వీటిని కూడా మాఫీ చేస్తారు. గతంలో ఇలాంటి విధానం లేదు. గతంలో రుణాలు తీసుకున్న మహిళా సభ్యురాలు మరణిస్తే బకాయిలన్నీ కుటుంబ సభ్యులే చెల్లించాల్సి వచ్చేది. ఒక వేళ కుటుంబ సభ్యులు చెల్లించకుంటే సంఘంలో ఉన్న సభ్యులపై భారం పడేది. ఈ మొత్తాన్ని సభ్యుల నుంచి వసూలు చేసే వారు. బీమా పథకం అమల్లోకి వచ్చిన తరువాత ఇలాంటి ఇబ్బందులన్నీ తొలగిపోయాయి. తాజాగా ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బీమా పథకాల ద్వారా ఉమ్మడి జిల్లాలో దాదాపు 5లక్షల మందికి ప్రయోజనం కలగనుంది. అయితే ప్రమాద బీమా 18 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు ఉన్న వారికే వర్తిస్తుంది. ఇదిలా ఉంటే రంగారెడ్డిజిల్లాలో మొత్తం 19,209 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉండగా ఇందులో 2,06,116 మంది సభ్యులు ఉన్నారు. వీరందరికీ ఉచిత బీమా పథకాలు వర్తించనున్నాయి. సభ్యులు ఎలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా స్వయం సహాయక సంఘాలపై ఫోకస్ పెంచింది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బ్యాంకు లింకేజి ద్వారా ఇచ్చే రుణాలను పెంచింది. అంతేకాక కొత్తగా ఏర్పాటు చేసే మీసేవ కేంద్రాలను పూర్తిగా మహిళా సంఘాలకే కేటాయిస్తోంది. మహిళా శక్తి పేరుతో అర్హులైన సభ్యులకు వీటిని మంజూరు చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 82 మీసేవ కేంద్రాలను మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నారు.

ఇప్పటికే 69 మంది గుర్తింపు

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు మార్చి 3, 2024 నుంచి ప్రభుత్వం ఉచిత బీమా పథకాలను అమల్లోకి తెచ్చింది. ఈ పథకం అమల్లోకి వచ్చిన తరువాత రంగారెడ్డి జిల్లాలో 69 మంది సభ్యులు వివిధ కారణాల వల్ల చనిపోయారు. వీరందరికీ బీమా వర్తింప చేస్తున్నారు. ఇందులో ఐదుగురు ప్రమాదవశాత్తు మరణించగా 64 మంది సహజ మరణం పొందారు. సహజ మరణం పొందిన వారి కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున, ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున బీమా అందచేస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యారావు తెలిపారు. ఎవరైనా సభ్యులు అకాల మరణం పొందితే అధికారుల దృష్టికి తీసుకువచ్చి బీమా సౌకర్యం పొందాలని సూచించారు.

మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించరూ..

కందుకూరు, నవంబరు13(ఆంధ్రజ్యోతి): మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించాలంటూ మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాచుపల్లి గ్రామస్తులు గురువారం మహేశ్వరం అసిస్టెంట్ డిపో మేనేజర్ అంజమ్మకు వినతి పత్రం ఇచ్చారు. ప్రతీరోజు ఉదయం మండలంలోని మురళీనగర్ నుంచి నేదునూరు ఆదర్శ పాఠశాల వరకు బస్సు వస్తున్నప్పటికీ మా గ్రామానికి వచ్చే సరికి బస్సు పూర్తిగా నిండి పోతుందన్నారు. దీంతో విద్యార్థులు కాలినడకన వెళ్లాల్సి వస్తుందన్నారు. ఉదయం, సాయం త్రం మండల కేంద్రం నుంచి నేదునూరు ఆదర్శ పాఠశాల వరకు వచ్చే బస్సును బాచుపల్లి వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో అసిస్టెంట్ మేనేజర్ స్పందిస్తూ.. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సారమ్మఆరోగ్యరెడ్డి, తమస్‌రెడ్డి, ఎర్ర ప్రభు, కత్తుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

చేవెళ్ల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారులపై కేసులునమోదు చేస్తామని ట్రాఫిక్ ఇన్‌చార్జీ ఆర్ఐ గణేష్ తెలిపారు. గురువారం చేవెళ్లలో వాహనదారులకు అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మంచి ప్రయాణికులను ఎక్కించవద్దన్నారు. కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల డిటెక్టివ్ సీఐ రమేశ్‌నాయుడు, ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో అక్రమాలపై విచారణ చేయాలి



మాట్లాడుతున్న రామకృష్ణ

ఆమనగల్లు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వైద్యచికిత్స లు చేయించుకున్న పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థికసాయం చెక్కుల్లో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ జిల్లా నాయకుడు తల్లోజు రామకృష్ణ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 2020 నుంచి 2023 వరకు జారీచేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఆమనగల్లులో గురువారం జేఏసీ కన్వీనర్ అవ్వారి శివలింగం, ఉద్యమ నాయకుడు పరమేశ్‌లతో విలేకరులతో రామకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన చెక్కులను ఓ మాజీ ప్రజాప్రతినిధి వద్ద పనిచేసిన కొందరు అక్రమంగా డ్రాచేసుకున్నారని ఆరోపించారు. లబ్ధిదారుల ఇంటి పేరు పూర్తిగా కాకుండా ఇంగ్లిష్‌లో ఒకే అక్షరంతో ఉండడంతో ఆ పేరుతో ఉన్న వేరే వ్యక్తి బ్యాంక్ ఖాతాలో చెక్కులు జమ చేసుకున్నారని పేర్కొన్నారు. ఇటీవల చెక్కుల బాగోతం బయటపడడంతో అక్రమాలకు పాల్పడ్డ వ్యక్తులు లబ్దిదారులకు డబ్బులు అందజేశారని రామకృష్ణ తెలిపారు. ఏ బ్యాంక్ అకౌంట్ల నుంచి డ్రా చేశారో విచారణ జరిపితే అక్రమాలు వెలుగుచూస్తాయని రామకృష్ణ అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల అక్రమాలపై సీఎం ఓఎస్‌డీకి, ప్రిన్సిపల్ సెక్రెటరీ(సీఎంఆర్ఎఫ్) నవీన్ మిట్టల్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు.

నర్సింగ్ కాలేజీ నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

● అధికారులకు వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కొడంగల్‌కు మంజూరైన నర్సింగ్ కళాశాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. గురువారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న గదులను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం నర్సింగ్ కళాశాలలో 60 మంది విద్యార్థులకు ప్రవేశాలతో పాటు వసతి సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. కళాశాలకు కావాల్సిన గదులను ఎంపిక చేసుకొని మరమ్మతులు చేపట్టేందుకు ఎంత ఖర్చు అవుతుందో అంచనా రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. కళాశాలతో పాటు వసతి గృహానికి సంబంధించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్ఎంఐడీసీ డిప్యూటీ ఇంజనీర్ సత్యనారాయణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహరెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎస్సై సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు పూర్తయ్యేనా?

● పిల్లర్లు కట్టి వదిలేసిన కాంట్రాక్టర్
● ఆదాయాన్ని కోల్పోతున్న మార్కెట్ కమిటీ
● వృథాగా పడి ఉన్న రైతుబజారు షెడ్లు, దుకాణాలు



పిల్లర్లు కట్టి వదిలేసిన ఇంటి గ్రేటెడ్ మార్కెట్ యార్డు



రైతు బజారు కోసం వేసిన షెడ్లు

తాండూరు, నవంబరు 4: తాండూరులో రూ.7.50కోట్ల వ్యయంతో తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ (సమీకృత) మార్కెట్‌యార్డును పిల్లర్లు కట్టి వదిలేశారు. ఏడాది కాలంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈ ప్రాజెక్టును మంజూరు చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాకపోవడంతో నిధులు మంజూరు కాలేదు. దీంతో కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. గుంతలు తవ్వి ఇనుప రాడ్‌లు కట్టి వదిలేశాడు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మిస్తే తాండూరు పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గంలోని పెద్దేముల్, యాలాల, తాండూరు ప్రజలతో పాటు సరిహద్దు ప్రాంతమైన కర్ణాటక వాసులకు ఉపయోగకరంగా ఉండేది.

ప్రణాళిక ఇలా..

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో 130 కూరగాయాల, 42 పువ్వులు, పండ్లు, 14 మాంసం దుకాణాలు నిర్మించాలని ప్రణాళికను రూపొందించారు. 192షాపులు నిర్మించి ప్రజల్లోకి అందుబాటులో తీసుకురావాలని ప్రయత్నించారు. అప్పటి మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా మార్కెట్‌యార్డుకు శంకుస్థాపన చేశారు. ఐదు నెలల కాల వ్యవధిలో పూర్తికావాల్సి ఉండగా ఏడాది అయినా పనులు ముందుకు సాగలేదు.

ఆదాయాన్ని కోల్పోతున్న మార్కెట్ కమిటీ

తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంటిగ్రేటెడ్ గోదాంల నిర్మాణం ద్వారా ఆదాయం సమకూరేంది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పేరిట గోదాంలకు స్థలాన్ని కూడా కేటాయించారు. కాంట్రాక్టర్ ఖాళీ స్థలంలో కాకుండా మధ్యలో ఉన్న గోదాంలను కూల్చివేశారు. ప్రస్తుతం రెండు గోదాంలు నిరూపయోగంగా ఉన్నాయి. రైతులకు ఈ గోదాం ఎంతో ఉపయోగంగా ఉండేది. రైతులు పండించిన ధాన్యాన్ని ఎరువుల నిల్వలను ఈ గోదాంలో ఉపయోగించే వారు. ప్రసుత్తం మార్కెట్ కమిటీ ఆదాయాన్ని కోల్పోగా రైతులు ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న గోదాంలు మున్సిపాలిటీ నిరుపయోగంగా వదిలేసింది. కనీసం ఇవి మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్న విషయం అధికారులకూ తెలియదు.

వృథాగా రైతు బజారు, షెడ్లు, దుకాణాలు

లక్షల రూపాయల వెచ్చించి నిర్మించిన రైతు బజార్, షెడ్లు, దుకాణాలు రెండేళ్లుగా నిరుపయోగంగా పడిఉన్నాయి. ప్రస్తుతం షెడ్లు తుప్పు పట్టాయి. 13 దుకాణాలు తాళాలతో దర్శనమిస్తున్నాయి. రైతుబజారు కోసం గత ప్రభుత్వం రూ.20లక్షలు ఖర్చుచేసి అట్టి నిధులతో మరమ్మతులు చేసి వినియోగంలోకి తెచ్చారు. నెల రోజుల పాటు రైతుబజారును అక్కడ కొనసాగించి నిర్వహణ లోపం కొనుగోలుదారులు లేకపోవడంతో చేతులేత్తేశారు. తాండూరు పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట విచ్చలవిడిగా రోడ్లపైన విక్రయాలు జరుగుతున్నాయి. కూరగాయాలు కోనాలంటే ఒక చోటు, మాంసం కోనాలంటే మరోచోటు ఉండటం వల్ల కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



తాండూరు: మల్‌రెడ్డిపల్లిలో నెహ్రూకు నివాళులర్పిస్తున్న మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి

తాండూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తాండూరులో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మాజీ ప్రధాని, జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి మల్‌రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో పూలమాలలు వేసి పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు, మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి నివాళులర్పించారు. గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో కౌన్సిలర్ సంగీత ఠాకూర్ చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు.

తాండూరు రూరల్: ఐనెల్లి శివారులో గల ఆదర్శ పాఠశాలల, కోటబాస్పల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పూడూరు: కంకల్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు యంగ్ అరెటర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ షో అండ్ టెల్ ఆక్టివిటీ పోటీలు, వక్తృత్వ పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మణ్, ఈశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

యాలాల: అచ్యుతాపూర్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు కార్యక్రమాలు నిర్వహించారు.

పరిగి: పరిగితోపాటు, ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలనను నిర్వహించారు.

కులకచర్ల: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎం జైపాల్‌రెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కొడంగల్ రూరల్: కొడంగల్‌లో ప్రాథమిక పాఠశాల, మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హుసేన్‌పూర్ పాఠశాల హెచ్ఎంలు క్రాంతికుమార్, సంధ్య పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో..

మూడుచింతలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మాపూర్‌లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిదులుగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల సమస్యలపై వివరించగా జగన్నాథం కిచెన్ సామగ్రిని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజనేయులు, మాజీ ఎంపీటీసీ నాగరాజు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీ-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు బద్దం గోపాల్‌రెడ్డి, నానావత్ రూప్‌సింగ్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: తుర్కపల్లి పరిధిలోని సేవల్ ఆల్ రీచ్ ఆల్ ఆశ్రమంలో గురువారం మండల సీనియర్ ఉద్యమకారుడు మహ్మద్ అఫ్జల్‌ఖాన్ అనాథలతో కలసి బాలల దినోత్సవాన్ని ఘనంగా, ఆనందోత్సవాలతో నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఆశ్రమంలోని పిల్లలకు, అనాథలకు అఫ్జల్‌ఖాన్ చాక్లెట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు వంగ వెంకటరెడ్డి, నర్సింహారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తూంకుంట పరిధిలోని దేవరయాంజాల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు, నాయకులు కలసి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి పాల్గొని నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్నం నర్సింహారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 3వ కౌన్సిలర్ బొక్క సంగీతాప్రభాకర్‌రెడ్డి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నరేందర్ రావు, ధనలక్ష్మి, సుధాకర్‌రెడ్డి, వీరేశం పాల్గొన్నారు. అదేవిధంగా పోచారం పరిధిలోని యంనంపేట్ రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లోనూ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీఈవో సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ దివ్యాశర్మ, హెచ్ఎం శ్రీరంజని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శామీర్‌పేట: తుర్కపల్లిలోని ఆశ్రమంలో పిల్లలకు పండ్లు, చాక్లెట్లు అందజేస్తున్న అఫ్జల్‌ఖాన్

క్రైం కార్నర్

అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

● వాహనంలో 39 ఆవులు, 34 ఎడ్లు
● మార్గమధ్యలో 4 ఆవులు ఒక ఎద్దు మృత్యువాత



కబేళాలకు తరలిస్తుండగా పట్టుబడిన పశువులు

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని సీజ్ చేసినట్లు ఘట్‌కేసర్ సీఐ పరశురాం తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. యంనంపేట్ చౌరస్తా వద్ద గురువారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా వరంగల్ వైపు నుంచి హైదారాబాద్ వైపు వెళుతున్న టీఎస్ 07 యుఎం5419 వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. వాహనంలో 73పశువులను తాళ్లతో కట్టి నీళ్లు, మేత లేకుండా దీనస్థితిలో ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం, దాచ్‌పల్లికి చెందిన డ్రైవర్ ప్రమోద్(32)ను విచారించగా రాజేంద్రనగర్‌కు చెందిన యజమాని షానవాజ్ విజయవాడ హనుమాన్ జంక్షన్ నుంచి బహదూర్‌పూర కబేళాలకు తరలిస్తున్నట్లు తెలిపాడు. 73 పశువుల్లో 39ఆవులు, 34 ఎడ్లు ఉన్నాయి. రవాణా సమయంలో వెలుతురు, గాలి, నీరు లేక నాలుగు ఆవులు, ఒక ఎద్దు మృత్యువాతపడ్డాయి. విషయం తెలుసుకున్న గౌరక్షదల్, బజరంగదళ్ అక్కడికి ఆవులను కబేళాలకు తరలిస్తున్న నిందితులను శిక్షించాలని కోరారు. ఆవులను జియాగూడలోని కామధేను గోశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

టిప్పర్ ఢీ కొని వ్యక్తి మృతి

కొడంగల్ రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన బుధవారం కొడంగల్ మండలంలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబసభ్యులు, ఎస్ఐ జీవి.సత్యనారాయణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దనందిగామకు చెందిన పల్లెర్ల ఆశప్ప(39) గ్రామంలో నడుచుకుంటూ వెళ్తుండగా అతివేగంగా వస్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో ఆశప్పకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనపై గురువారం మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ అశోక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తై ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

బంట్వారం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పాషాపూర్ తండాకు చెందిన చౌవాన్ సంతోష్(24) సోమవారం బంట్వారం మండలం మీదుగా సదాశివపేట వెళ్తుండగా బస్వాపూర్ గ్రామ సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో 108 వాహనంలో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తుండగా గురువారం మధ్యాహ్నం మృతిచెందాడు. దీంతో తండ్రి రాములు చౌవాన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీశైలం తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళ..

తాండూరు రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఓ మహిళా చికిత్స పొందుతూ మృతిచెందింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కరన్‌కోట్ గ్రామానికి చెందిన ఆఫ్రీన్(45) అనారోగ్యం పాలవడంతో అదే గ్రామానికి చెందిన మరో మహిళ సెప్టెంబరు 24వ తేదీన ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చేర్పించింది. అప్పటి నుంచి మహిళ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. ఆఫ్రీన్ భర్త ఐదేళ్ల కిందట మృతి చెందాడు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి..

వికారాబాద్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈఘటన గురువారం చోటుచేసుకుంది. వికారాబాద్ రైల్వే ఎస్ఐ శంకరయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలోని రైలు పట్టాలపై మధ్యాహ్నం సమయంలో కిమీ నంబర్ 110/3.5 వద్ద ఓవ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు రైల్వే అధికారులకు సమాచారం అందించారు. వెంటనే రైల్వే పోలీసులు అక్కడి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తి వయసు 30వరకు ఉంటుందన్నారు. చూడటానికి ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వ్యక్తిలా కనిపిస్తున్నారన్నారు. గుర్తుతెలియని రైలు ఢీకొని మృతిచెంది ఉంటాడని తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి చిరునామాకు సంబంధించిన ఆధారాలు లభించలేదన్నారు. పంచనామా చేపట్టి మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. వివరాలకు వికారాబాద్ రైల్వే పోలీసు 9440477099, 8466938351లో సంప్రదించాలని ఎస్ఐ శంకరయ్య తెలిపారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

మూడుచింతలపల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వనపర్తి గ్రామానికి చెందిన తిరుపతి(37) వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి ఇద్దరు భార్యలు ఉన్నారు. భార్యలతో గొడవల కారణంగా తిరుపతి ఒక్కడే ఉంటున్నాడు. ఈనెల 4వ తేదీన తిరుపతి ఉప్పర్‌పల్లిలోని అతడి అన్న అబ్దుల్లా ఇంటికి వచ్చాడు. అతడికి మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో నగరంలోని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. వైద్యులు రెండు రోజుల తర్వాత తీసుకురమ్మని చెప్పడంతో ఇంటికి తీసుకెళ్లారు. తిరుపతి మార్కెట్‌కి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు శామీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

తాండూరు రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గౌతాపూర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసుల తనిఖీలో ఎలాంటి పత్రాలు చూపించలేదు. ట్రాక్టర్లు యాలాల మండలం బెన్నూరుకు చెందిన డ్రైవర్ శ్రీనివాస్, వాసి మహ్మద్‌కు చెందినవిగా గుర్తించారు. రెండు ట్రాక్టర్లను తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

నేడు డయల్ యువర్ ఆర్ఎం, డీఎం

తాండూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సమస్యల పరిష్కారం నిమిత్తం శుక్రవారం మధ్యాహ్నం 3గంటల నుంచి 4 గంటల వరకు డయల్ యువర్ ఆర్ఎం, డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాండూరు ఆర్టీసీ డీఎం సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెల్‌నంబర్ 9959226241, 9959226251కు ఫోన్‌చేసి ప్రయాణికుల సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

ప్రతీఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి



బ్యాగులు అందజేస్తున్న సత్యమూర్తి

తాండూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతీఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సామాజికవేత్త దొరిశెట్టి సత్యమూర్తి అన్నారు. తాండూరు పట్టణంలోని వాల్మీకి నగర్‌లో గురువారం కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని కాలనీలో పేదలకు ట్రావెలింగ్ బ్యాగ్, స్వీట్లు పంపిణీ చేశారు.

కారుణ్యం కరుణించేనా..?

(5వ పేజీ తరువాయి)

కలిగివారు ఎక్కువగా ఉండగా, కొందరు మాత్రమే ఇంటర్ నుంచి డిగ్రీ విద్యార్హత కలిగిన దరఖాస్తుదారులు ఉన్నారు. మృతిచెందిన ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగావకాశం కల్పిస్తారు. పాఠశాలలు, స్థానిక సంస్థల్లో పనిచేస్తూ మృతి చెందిన ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన కారుణ్య నియామకాలను జిల్లా పరిషత్ అధికారులు చేపడతారు.

ఆర్థిక ఇక్కట్లలో బాధిత కుటుంబాలు

కుటుంబాన్ని పోషించే ప్రభుత్వ ఉద్యోగులు చనిపోయిన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నెలనెలా వచ్చే వేతనం నిలిచిపోయి ఆర్థికంగా ఇక్కట్లు తప్పడం లేదు. కుటుంబ యజమాని మృతితో నెలనెలా చెల్లించాల్సిన రుణ వాయిదాలు, పిల్లల చదువులు, ఇతర ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తోంది. దాంతో వారు ఆర్థికంగా చితికిపోతున్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలంటూ కొంత కాలంగా బాధిత కుటుంబాల నుంచి జడ్పీ అధికారులపై ఒత్తిళ్లు పెరిగినా.. పోస్టులు ఖాళీ లేకపోవడంతో నియామకాలు చేపట్టలేకపోతున్నారు.

సీఎం హామీతో చిగురించిన ఆశలు

స్థానిక సంస్థల్లో కారుణ్య నియామకాలు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడంతో బాధిత కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జిల్లాలో స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ అయ్యేవరకు జూనియర్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం లేదు. కారుణ్య నియామకాల కోసం అవసరమైతే సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో కారుణ్య నియామకాలు చేపడతామని హామీ ఇచ్చిన సీఎం ఆ ప్రక్రియ వేగం పుంజుకునేలా ఉన్నతాధికారులకు ఆదేశించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధారూరు మండల వ్యవసాయ అధికారిగా సూర్యప్రకాష్



ఏవో సూర్యప్రకాష్

ధారూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయ అధికారి(ఏవో)గా సూర్య ప్రకాష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. బషీరాబాద్ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఏవోగా పనిచేసిన ఝాన్సీలక్ష్మీబాయి సంగారెడ్డికి బదిలీపై వెళ్లారు.

యాలాల మండల ఏవోగా శ్వేతారాణి



ఏవో శ్వేతారాణి

యాలాల: మండల రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని యాలాల ఏవో శ్వేతారాణి పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి శ్వేతారాణి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె రైతు వేదికలో మాట్లాడుతూ ఇటీవల కొత్తగా భర్తీ చేసిన పోస్టుల్లోకు తనకు యాలాల మండలం కేటాయించినట్లు తెలిపారు. యాలాలలో వ్యవసాయ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుటామన్నారు.

అభివృద్ధి పథంలో సహకార సంఘం

కులకచర్ల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘం అభివృద్ధి పథంలో ఉందని స్థానిక ప్రాథమిక సహకార సంఘంపై చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. అంతర్జాతీయ సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక ప్రాథమిక సహకార సంఘంపై సంఘం జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో బక్కారెడ్డి, డీసీవో నాగలింగచారి, డైరెక్టర్‌లు నర్సిములు, కొండయ్యగౌడ్, భీమయ్య పాల్గొన్నారు.

దోమ: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం సహకార వారోత్సవాల్లో బాగంగా జెండాను పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈవో యాదగిరి, గోపాల్‌గౌడ్, మచ్చేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్ పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: సహకార వారోత్సవాల సందర్భంగా గురువారం మోమిన్‌పేట్ సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. సహకార రంగంలో ఉన్న అందరూ సహకార సూత్రలు, సహకార విలువలు, ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేఖర్, సిబ్బంది రవికుమార్, రమేష్, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

కీసర: అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలు కీసరలో ఘనంగా జరిగాయి. వారోత్సవాల్లో భాగంగా సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి సొసైటీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మాలోతు ధర్మ, రామిడి శ్రీనివాస్, మల్లేష్, కంసాని మల్లారెడ్డి, తుడుం సుశీల, సీఈవో కృష్ణారెడ్డి, తోపాటు పలువురు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

తల్లిదండ్రులు సహకరించాలి

పరిగి: విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంపునకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని మిట్టకోడూరు ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌లు అన్నారు. పాఠశాలలో గురువారం పేరేంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రశేఖర్, శరత్‌బాబు, సాధిక్‌అలీ, మధుసూదన్, కరుణాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి నివాళి

యాలాల: ఈనెల 10వ తేదీన అనారోగ్యంతో మృతిచెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సవితకు తాండూరు ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించారు. గురువారం శ్రద్ధాంజలి కార్యక్రమంలో సవిత మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పీఆర్టీయూఎస్ యాలాల మండల అధ్యక్షుడు సి.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

సర్వేకు సహకరించాలి

కులకచర్ల: గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీఈవో ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. పీరంపల్లిలో జరుగుతున్న సర్వేను గురువారం ఆయన పరిశీలించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కొడంగల్: లయన్స్‌క్లబ్ ఆఫ్ కొడంగల్ వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆఫ్తాల్మిక్ వైద్యుడు హరినాథ్‌నెహ్రూ 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని మహబూబ్‌నగర్‌లోని కందూరి రాంరెడ్డి కంటి ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు మునీర్, నెహ్రూనాయక్, వడ్డె భీమారాజు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

కొడంగల్: కౌశిక ద్వాదశి సందర్భంగా గురువారం కొడంగల్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగ్ర శ్రీనివాసమూర్తి తిరుచ్చి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

శుభకార్యాలకు హాజరైన తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్: మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి కిష్టప్ప సోదరుడు కాశప్ప నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, జయకృష్ణ, నర్సింహులుగౌడ్, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, కృష్ణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మోమిన్‌పేట్: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గురువారం పోలీసు సిబ్బందితో కలిసి ఏఎస్ఐ పుండరీకం సైబర్ నేరాల పట్ల వ్యాపరాస్తులు, రైతులకు అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది శంకర్‌నాయక్, శ్రీశైలం ఉన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

బషీరాబాద్: మండలంలోని కాశీంపూర్ గ్రామం ఎస్సీ కాలనీలో ఏట్టకేలకు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే ఆదేశాలతో గురువారం కాలనీలో కొత్తగా బోరు కోసం డిల్లింగ్ పనులను నవాంద్గీ పీఏసీఎస్ వైస్‌చైర్మన్ అజయ్‌ప్రసాద్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముద్దిగోపాల్, బి.వెంకటప్ప, ఎ.నరేందర్, బి.దస్తాప్ప, ఎం.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు కార్తీక దీపోత్సవం

కొడంగల్ రూరల్: పట్టణంలోని శ్రీమహాదేవుని ఆలయ ఆవరణలో శుక్రవారం సాయంత్రం కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించనున్నట్లు హిందువాహిని, యువవాహిని కొడంగల్ శాఖ సభ్యులు గురువారం ఓ పత్రికటనలో తెలిపారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని దీపోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహాపడిపూజ

మోమిన్‌పేట్: మండలంలోని టేకులపల్లిలో గురువారం అయ్యప్పస్వామి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్పమాలధారులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బి.విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వం ఉండాలి

పరిగి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని మండల లీగల్ సర్వీసు కౌన్సిల్ న్యాయవాది ఎండీ గౌస్ పాష అన్నారు. మండల న్యాయ సేవా సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బసిరెడ్డిపల్లి పాఠశాలలో చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దయాకర్‌రెడ్డి, ఖయ్యూం, ఉపాధ్యాయులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

పరిగి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం పరిగి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ కార్యదర్శి పీర్‌అహ్మద్ మాట్లాడుతూ.. రైతులకు సంబంధించి సమస్యలు పెండింగ్‌లో ఉండడంతో నిత్యం కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చినవారిలో సీపీఐ నాయకులు చంద్రయ్య, బసప్ప, రమేష్ ఉన్నారు.

కొనసాగుతున్న మెథడిస్టు జాతర

ధారూరు, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): ధారూరు మెథడిస్టు జాతర కొనసాగుతోంది. ఈ సందర్భంగాలో క్రైస్తవ భక్తులు గురువారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు జాతర ప్రాంగణంకు చేరుకుని ఏసుప్రభువు శిలువల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.

యూటీఎఫ్ మండల కమిటీ

కొడంగల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు ఆధ్వర్యంలో మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కొడంగల్‌లో నిర్వహించిన ఎన్నికలో గౌరవ అధ్యక్షుడిగా భీమ్‌రెడ్డి, మండల అధ్యక్షుడిగా నర్సింగ్, ఉపాధ్యక్షుడిగా రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా అశోక్‌కుమార్, కోశాధికారిగా శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలిగా పల్లవి, కార్యదర్శులుగా వెంకటప్ప, రవి, రమేశ్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, నరేశ్, జిల్లా కార్యదర్శులుగా నర్సింహులు, వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మత్స్యప్ప, శివరాజ్, మల్లేశం, నరసింహ, జగన్, ఆనంద్‌రావు, శ్యామలయ్య పాల్గొన్నారు.

రేపు దివ్యాంగులకు క్రీడా పోటీలు

వికారాబాద్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా నవంబరు శనివారం(రేపు) ఉదయం 9 గంటలకు స్థానిక బ్లాక్ గ్రౌండ్‌లో దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు పరుగు పందెం, షార్ట్‌పుట్, చెస్, క్యారమ్స్ పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభిస్తారని తెలిపారు.